# ఓటు హక్కును వినియోగించుకున్నా ఆచారి



**ఆమనగల్లు, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. పురపాలిక ఎన్నికల నేపథ్యంలో ఆయన బుధవారం ఆమనగల్లులో ని బాలుర ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో పునాదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్




**ఆమనగల్లు, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు క్యూ లైన్ లలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం ఇచ్చారు. ఉదయం నుండే పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. ఓటర్లు ఓటు వేసేందుకు 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆమనగల్లు పట్టణంలో మొత్తం ఓటర్లు 16984 కలిగి ఉన్నారు. 14392 ఓట్లు పోలయ్యాయని అధికారులు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ తమ కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు



**ఆమనగల్లు, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని యువతులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక వార్డు పరిధిలోని పోలింగ్ కేంద్రంలో యువతులు బారులు తీరి ఓటు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన వజ్రాయుధమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని, తద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచి దేశ భవిష్యత్తును నిర్మించాలన్నారు.

## ఆమనగల్లులో 84.74% పోలింగ్ నమోదు



**ఆమనగల్లు, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మున్సిపాలిటీ లోని 15 వార్డులకు బుధవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మున్సిపాలిటీలోని సాయంత్రం ఐదు గంటల వరకు 84.74% పోలింగ్ నమోదయింది.14,392 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారులు వెల్లడించారు. పోలింగ్ సాఫీగా జరిగిందని అధికారులు తెలిపారు.

# మహా పడిపూజలో పాల్గొన్న జూపల్లి భాస్కర్ రావు



**చారకొండ, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూపల్లి గ్రామంలోని వీర్రాన దేవాలయంలో శివ స్వాముల మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్దండ మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు విచ్చేసి అన్నదానం ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజలతో కలిసి ఆయన భక్తి కార్యక్రమంలో పాల్గొని, శివస్వాముల పట్ల భక్తి భావాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనూష జగపతి, ఉప సర్పంచ్ రియాజ్, భిక్షపతి, మల్లేష్, సిరాజ్, తిరుపతి, బాలస్వామి, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన గునుగంటి మధుసూదన్ రావు



**వెల్దండ, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబారామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జేపల్లి వాస్తవ్యులు గునుగంటి మధుసూదన్ రావు అమ్మవారికి 14 పట్టుచీరలు సమర్పించారు.దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన గుండాల దేవాలయంలో ఆయన గత కొన్ని సంవత్సరాలుగా విశేష భక్తి కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రతి శుక్రవారం, దేవీ నవరాత్రులు, శ్రావణమాసం, కార్తీకమాసం, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలమాలను సమర్పిస్తూ సేవలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి, ఆలయ అర్చకులు ఆర్. శివకుమార్ శర్మతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. భక్తుల ఉత్సాహం, విశ్వాసంతో ఆలయ వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది.

## మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

-- ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి, ఆమనగల్ పట్టణాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి స్థానిక ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అన్ని వార్డుల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు రాత్రింబగళ్లు శ్రమించారు. గత పది రోజులుగా అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు” అని పేర్కొన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే ప్రజల విశ్వాసానికి ప్రతీక అని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీసీపీ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు పుర ఎన్నికలలో భాగంగా బుధవారం పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సత్యనారాయణ రెడ్డి, ఏసీబీ జానకి రామ్ రెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద చర్యలను సమీక్షించి, అధికారులకు తగు సూచనలు చేశారు. పోలింగ్ సమయంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ,ఫిబ్రవరి 11( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి 34వ వార్డులోని గీతాంజలి కళాశాల కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా పోలింగ్లో పాల్గొనాలని కోరారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పట్టణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతోంది.

# నల్గొండలో ఉద్రిక్తత.. 25వ వార్డులో దొంగ ఓట్ల కలకలం

-మైనర్లు దొంగ ఓట్లు వేశారని ఆరోపణలు చేసుకున్న బీజేపీ బిఆర్ఎస్





**నల్లగొండ, ఫిబ్రవరి 11 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 25వ డివిజన్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మైనర్లతో దొంగ ఓట్లు వేయిస్తున్నారంటూ బీజేపీపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వయస్సు అర్హత లేని వారికి ఓటు హక్కు ఎలా కల్పించారని అధికారులను నిలదీశారు. అంగన్వాడీ సిబ్బంది సహకారంతో బీజేపీ బోగస్ ఓట్లు వేయిస్తోందని ఆరోపిస్తూ అధికార పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగడంతో పోలింగ్ కేంద్రం వద్ద గందరగోళం ఏర్పడింది బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగ వర్షిత్ రెడ్డి రంగంలోకి దిగడంతో రోడ్డుపైన కాసేపు ఆందోళన చేశారు బిజెపి బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు నినాదాలు చేస్తూ ఆందోళన దిగడంతో పోలీసు వారు ఆందోళకారుల్ని చెల్లాచెదురు చేశారు పోలీసులు టిఆర్ఎస్ నాయకుల పై లాటి ఝులిపించారని బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపైకి రావడంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కూడా ఘటన స్థలానికి చేరుకొని పోలీస్ వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేషన్ చైర్మన్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్లగొండ , ఫిబ్రవరి 11 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో 132 బూత్ లో ఈరోజు ఉదయం వారు ఓటు వేశారు.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

నల్లగొండ జిల్లా పరిధిలోని ఒక మున్సిపల్ కార్పొరేషన్ 6 మునిసిపాలిటీలలో 78.09% పోలింగ్

**నల్లగొండ ,ఫిబ్రవరి 11 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా పరిధిలోని ఒక మున్సిపల్ కార్పొరేషన్ 6 మున్సిపాలిటీలకు గాను జరిగిన ఎన్నికల్లో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 1,42,437 మంది ఓటర్లకు గాను 1,10,194 మంది 77.36% ఓటింగ్ జరగగా మిర్యాలగూడ 93020 ఓటర్లకు గాను 72036 ,(77.44%), దేవరకొండ 23830 మంది ఓటర్లకు గాను 19127 ఓటు హక్కును వినియోగించుకున్నారు (80.26%) నందికొండ 13521 మంది ఓటర్లకు గాను 8069,(59.68%), హాలియా 11696 మంది ఓటర్లకు గాను 10033(85.78%), చిట్యాల 12118 నంది ఓటర్లకు గాను 10649(87.88%), చండూర్ 11370 ఓటర్ల గాను 10406(91.52%) మొత్తంగా 3,07,992 మంది ఓటర్లకు గాను 2,40,514 మంది 78.09% ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు.

# నాగర్‌కర్నూలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ పోలింగ్

## -77.64% ఓటింగ్



**నాగర్‌కర్నూలు, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా కొనసాగింది. జిల్లాలోని నాగర్‌కర్నూలు, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీలలో మొత్తం 65 వార్డులకు 131 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 80,757 మంది ఓటర్లలో 62,703 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 77.64 శాతం పోలింగ్ నమోదైంది. నాగర్‌కర్నూలు మున్సిపాలిటీలో 35,378 ఓటర్లలో 26,171 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 73.98 శాతం పోలింగ్ నమోదైంది. కల్వకుర్తి మున్సిపాలిటీలో 26,023 ఓటర్లలో 21,027 మంది ఓటు హక్కు వినియోగించి 80.80 శాతం పోలింగ్ నమోదైంది. కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19,356 ఓటర్లలో 15,505 మంది ఓటు హక్కు వినియోగించి 80.10 శాతం పోలింగ్ నమోదైంది. కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, “పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, అదనపు పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాం. నిర్ణీత సమయం ముగిసినా లైన్లో ఉన్న ప్రతి ఓటరికి ఓటు వేసే అవకాశం కల్పించాం” అని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించామని, ఈ నెల 13న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# పోలింగ్ కేంద్రంలో మానవీయ దృశ్యం



**మంథని, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మంథని ప్రభుత్వ బాలుర హై స్కూల్, గురుకుల హై స్కూల్ పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వచ్చిన వృద్ధ ఓటర్లతో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆప్యాయంగా మాట్లాడారు. వృద్ధురాళ్లను పలకరించి, ఓటు వేసారా? పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడానికి పోలీస్ వారు సహాయం చేశారా? ఆరోగ్య పరిస్థితి బాగుందా? అని మానవత్వంతో అడిగి తెలుసుకున్నారు. డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసులు ఎప్పుడూ ప్రజలకు సహాయంగా ఉంటారని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ చెన్నకేశవస్వామి ఉత్సవాలు



**పాలకుర్తి, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఆలయ కమిటీ సభ్యుల సమాచారం ప్రకారం బుధవారం నుండి శు క్రవారం వరకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం గ్రామ సర్పంచ్ పెద్దపల్లి తిరుమల, ఆలయ కమిటీ సభ్యులు గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. నేడు ఉదయం 6 గంటలకు ప్రబోధిక, 9:30 గంటలకు అభిషేకం, అనంతరం శ్రీ మహాలక్ష్మి సహిత హయగ్రీవ హోమం, బలిహరణ, తీర్థప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 6:30 గంటలకు శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. శుక్రవారం రోజున సుదర్శన నరసింహ హోమం, తీర్థప్రసాదం, రథబలి, రథోత్సవం, పుష్పయాగం, చక్రస్నానం, గ్రామబలి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ వేడుకలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు స్వాగతం పలికిన అనంతరం ఆలయంలో వేదపండితుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ నెల 28 నుంచి వచ్చే నెల 5 వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్, భోజనం వంటి సౌకర్యాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ నర్సింలు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మామిళ్లపల్లి సర్పంచ్ మొకురాల మోహన్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగింపు

### -సాయంత్రం ఐదు గంటల వరకు 77.36% పోలింగ్




**నల్లగొండ ,ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సాయంత్రం 5 గంటలు పూర్తవగానే అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గేట్లు మూసివేసి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల అప్రమత్తతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పోలింగ్ ముగిసినట్లు అధికారులు వెల్లడించి టైం కి ముందు చేరుకున్న ఓటర్లకు కేంద్రంలోపల ఓటు వేసేందుకు అనుమతించినట్లు తెలిపారు మరి కొద్ది సేపట్లో అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు తరలింపు కార్యక్రమం ఉంటుందని 13వ తారీకు ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 142437 ఓటర్లు ఉండగా సాయంత్రం 5 గంటల వరకు మహిళా ఓటర్లు 73, 507కు గాను 57166, పురుషులు 68,874 గాను 52,983, ఇతరులు 56 కు 45 మొత్తం 1, 10194 మంది 77.36 ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం




**మహబూబాబాద్, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక ఎన్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్ యూనిట్--I ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం జరుగుతోంది. ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా కంబాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, విద్యార్థులకు క్లీన్ అండ్ గ్రీన్, ప్లాస్టిక్ వస్తువుల వినియోగం మానుకోవడం, ఉన్నత విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జన విజ్ఞాన వేదిక బృందం గ్రామస్తులకు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. లక్ష్మణ్ నాయక్, జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు టి. మంగపతి రావు, జిల్లా జనరల్ సెక్రటరీ చొప్పరి శ్రీనివాస్, అధ్యక్షుడు డాక్టర్ కే. శ్రీనివాస్, కల్చరల్ కన్వీనర్ డాక్టర్ ఎల్. దయానంద్, పి. జైపాల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్--II ప్రోగ్రాం ఆఫీసర్ ఏ. అన్నపూర్ణ, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు. గ్రామస్తులు, విద్యార్థులు ఉత్సాహంగా స్పందించడంతో కార్యక్రమం ఆధ్యాత్మికత, సామాజిక చైతన్యంతో నిండిపోయింది.

### ఓటు హక్కు వినియోగించిన మాజీ

# ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుటుంబం




**మహబూబాబాద్, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 21వ వార్డ్ పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించారు. వరుసలో నిలబడి ఆయనతో పాటు డాక్టర్ సీతమహాలక్ష్మి, కూతురు తేజస్విని, టౌన్ ప్రెసిడెంట్ గద్దె రవి తదితరులు తమ ఓటు హక్కును వినియోగించారు. ప్రజాస్వామ్య పండుగలో భాగమవుతూ ఓటు హక్కును వినియోగించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్ల ఉత్సాహం స్పష్టంగా కనిపించింది.

# నాగలింగేశ్వర ఆలయానికి ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు.



**ఎలిగేడు, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండలంలోని రాములపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రసిద్ధ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీ సిద్ది తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో దేవాలయం నుండి గ్రామంలోని ప్రధాన చౌరస్తా వరకు ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని దృష్టిలో ఉంచుకుని రాత్రి వేళల్లో ఎలాంటి వెలుగుల ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. దేవాలయ పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులు విద్యుత్ వెలుగులతో ప్రకాశవంతంగా మారడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చర్యపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటన వివరాలు ఇవే



**ఇబ్రహింపట్నం, ఫిబ్రవరి 11( నీలగిరి ఎక్స్ ప్రెస్ :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. అబ్దుల్లాపూర్ మెట్టు లోని శివ గార్డెన్స్ లో మండలానికి సంబందించిన 225 మంది లబ్దిదారులకు సుమారు 2కోట్ల 25లక్షల 26వేల ఒక వంద రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం రోజు ఉదయం 10:30 ని” లకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని, అధికారులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

